నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | ఆగస్టు 28, 2024 | www.navatelangana.com

## బీసీలకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన బీసీలు అందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ కు బండి మల్లేష్ అన్నారు. మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కు మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ ఓబీసీ విభాగం అధ్యక్షుడు బండి మల్లేష్ వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని విస్మరిం చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్పొరేషన్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో నిరుద్యోగ బీసీ యువత స్వయం ఉపాధి కోసం అధిక సంఖ్యలో రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు బూట్ల పంపిణీ



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని బీబీ నగర్ గ్రామపంచాయతీలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గారి మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి ప్రాథమిక పాఠ శాలలో యారోనిపల్లి (నాయిన్‌చెరువు) ప్రాథమికొన్నత పాఠశాలలో,ఇదిగాని పల్లి ప్రాథమిక కొన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి కానుకగా జనంపల్లి శశికళరెడ్డి బూట్లు అందజేశారు. కార్యక్రమంలో రాజా పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవనానికి ఆహారమే పరమావధి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

మనుషుల ఆరోగ్యవంతమైన జీవనానికి ఆహారమే పరమావధి అని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో నాస్వి - జాతీయ వీధి అమ్మకపు దారుల సంఘంఆధ్వర్యంలో నిర్వహి ంచిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో నేడు మనుషులు ఆహార అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయన్నారు. నాణ్యతలేని ఆహారం తినడం వలన ఎక్కువ మంది అనారోగ్య ఫాలో అవుతున్నారని తెలిపారు.ఈ సమస్త ఆధ్వర్యంలో నిర్వహించే ఆహారం ఆరోగ్యవంతమైన జీవనం ఉండాలంటే ఆహారమే పరమావధి నిలవాలని తెలిపారు. వీధి ఆహారపు అమ్మకపు దారులకు వారు శుద్ధమైన "అమ్మచేతి వంటను ప్రజలకు అందించే విధంగా శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం విశేషమన్నారు.ఆహారం వండే సమయాల్లో ఆరోగ్యవంతమైన పదార్థాలను ఉపయో గించడమే కాకుండగా, వంట సామాగ్రిని కూడా శుభ్రంగా ఉంచుకుంటారని తెలిపారు. వీధి వ్యాపారులకు మున్సిపల్ అనునిత్యం సహాయ సహ కారం అందిస్తుందన్నారు. తదనంతరం శిక్షణ పొందిన వీధి అమ్మకపు దారు లకు ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో పురకమీనర్ మహేశ్వర్ రెడ్డి, అధికారులు ఇతర మహిళా సంఘం వారు తదితర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఓపెన్ నేషనల్ కరాటేలో డ్రాగన్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైద్రాబాద్ లో టైగర్ షోటోకాన్ కరాటే అకాడమీ, డైనమిక్ షోటోకాన్ ఆధ్వర్యంలో ఇటీవలే జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ లో డ్రాగన్ షోటోకాన్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు డ్రాగన్ షోటోకాన్ ఆర్గన్ అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ ఎస్ కే. మోసీన్ తెలిపారు. ఈ పోటీల్లో బాలికల కుమితే అండర్-10 విభాగంలో సంయుక్త, అండర్-12 లో ఫలక్ , అండర్ -14 లో షాఫియ, అండర్ -15 లో ఐశా తస్లీమ్, బాలుర కుమితే లో అండర్ -8లో గౌతం, అండర్ -10 లో మనో వికాస్, అండర్ -12 లో ఇబ్రాహీం, మనీశ్వర్ బంగారు పతకాలు, ఆయా విభాగాల కుమితే లో ఆదిత్య, సాయి హర్ష, హర్షవర్ధన్ వెండి పతకాలు, అఖిల్ రాథోడ్ కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా కుమితే అండర్ -10 ఏళ్ల లోపు విభాగంలో సంయుక్త, అండర్ -15 విభాగంలో ఐశా తస్లీమ్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్ లు పొందినట్లు తెలిపారు. విద్యార్థులను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో కరాటే మాస్టర్ ఎస్ కే. మోసిన్ సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదే విధంగా విద్యార్థులను, డ్రాగన్ షోటోకాన్ కరాటే దూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలంబిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్ అభినందించారు.

## వినాయక నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించుకోవాలి : సీఐ



నవతెలంగాణ -రాజాపూర్

వినాయక చవితి నుండి నిమజ్జనం చేసే వరకుఎలాంటి ఘర్షణలు లేకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని సీఐ నాగార్జున గౌడ్ అన్నారు. రాజాపూర్ మండలంలో గల పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. సెప్టెంబర్ 7న నిర్వహించబోయే వినాయక చవితి సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రంలో కానీ వివిధ గ్రామాలలో కానీ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటారన్నారు. వినాయక చవితిలో ఎలాంటి డీజే సౌండ్స్‌కు అనుమతి లేదన్నారు. మండపం దగ్గర చిన్న చిన్న బాక్సులలో పాటలు పెట్టుకొని రాత్రి 10 గంటల లోపే బంద్ చేసుకోవాలన్నారు. మండపం దగ్గర ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగనీయకుండా ఉత్సావ కమిటీ సభ్యులు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వినాయక మండపం దగ్గర ఎవరైనా వ్యక్తులు తాగి గొడవ చేస్తే ఉత్సవ కమిటీ చెప్పిన వినకపోతే పోలీసులకు తెలుపాలన్నారు.వినాయక చవితిరోజునుండి నిమజ్జనం చేసే వరకు ఎలాంటి ఘర్షణలు లేకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో రాజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పేరి బచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, రాజాపూర్ మండల్ ఎస్సై రవి నాయక్ ,ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను కూల్చివేయాలి : సీపీఐ

నవతెలంగాణ- జడ్చర్ల

నల్లకుంట అక్రమ కట్టడాలపై మున్సిపల్ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ ఫిర్యాదు చేవారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని నల్లకుంట లోని ఎఫ్ టి ఎల్ లెవెల్ లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ మహేష్ కు సీపీఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. అక్రమ కట్టడాలను సీపీఐ బృందం పరిశీలించారు. వెంటనే కూల్చివేయాలని గతంలో ఇరిగేషన్ డిఈ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా వెంటనే అక్రమ కట్టడాలని తొలగించాలని మున్సిపల్ కార్యాలయం సీనియర్ అసిస్టెంటుకి వినతిపత్రం ఇచ్చారు. సీపీఐ జడ్చర్ల మండల నాయకులు బాగి కృష్ణయ్య ప్రకాష్ చారి, శంకర్ నాయక్,, శ్రీను, మహేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెండు లక్షల రుణమాఫీకి కుంటిసాకులు

- రేషన్ కార్డు, అధిక రుణం పేరుతో కొర్రీలు
- ఇప్పటి వరకు 36 వేల కోట్లకు.. మాఫీ అయ్యింది 16 వేల కోట్లే
- కమిటీల పేరుతో కాలయాపన
- రైతుబరోసా అమలు చేయాలని 29న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు



రైతుబరోసా లేదు..

# రుణమాఫీ కాదు..?

తెలంగాణలో రైతులకు సంకట పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం షరతులు పెట్టి రుణమాఫీ ఎగ్గొట్టేందుకు యత్నిస్తోంది. తెలంగాణ రాష్ట్రం కంటే ముందునుండే రేషన్‌కార్డులు ఇవ్వడాన్ని నిలిపేశారు. పదేళ్లకాలంలో వేలాది కుటుంబాలు విడిపోయి ఎవరి భూములు వారు సాగు చేసుకుంటున్నారు. అయితే సంక్షేమ పథకాలు అమలు కోసం ఉమ్మడి రేషన్ కార్డులోనే తమ పేర్లు కొనసాగుతున్నాయి. ఇక ధరణి వచ్చిన తర్వాత ప్రభుత్వ, పోరంపోగు భూములకు పట్టాలు ఉండి సాగులో ఉన్న రైతులకు కొత్తగా పట్టా పాసుపుస్తకాలు ఇవ్వలేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి రుణమాఫీ కావడం లేదు. ఇక కమిటీల పేరుతో రైతుబరోసాను సైతం అమలు చేయకపోవడం పట్ల రైతులు సాగు కోసం ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు. అందుకే సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శరతులు లేని రుణమాఫీ చేయాలని తెలిపారు. కాలయాపన లేకుండా రైతుబరోసా అమలు చేయాలని కోరుతూ..ఈనెల 29న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళణ చేయనున్నారు.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి ఇప్పుడు కుంటి సాకులు వెతుకుతున్నారు. మూడు పర్యాయాల ద్వారా రుణ మాఫీ చేసిన రుణమొత్తానికి వాస్తవంగా ఉన్న అప్పులకు పొంతన లేకుండా పోయింది. ఉమ్మడి జిల్లాలో రూ. 37 కోట్ల రుణాలు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.వివిధ కారణాలు చూపి కేవలం 31 వేల మందికి మాత్రమే రుణమాఫీ వస్తుందని ప్రకటించారు. మూడు పర్యాయాల ద్వారా కేవలం 17 వేల కోట్లను మాత్రమే రుణమాఫీ చేశారు. మహబూబ్‌నగర్‌లో మొదటి దశలో 43,881 మందికి 240.31 కోట్లు మాఫీ చేశారు. రెండో 22,253 మందికి 219.18 కోట్లు, మూడో దశలో 11,458 రైతులకు 138.75 కోట్లు మాఫీ చేశారు. ఈ జిల్లాలో 10 వేల మందికి పైగానే రుణమాఫీ కావాల్సింది. నాగర్‌కర్నూల్‌లో 47,989 రైతులకు మొదటి సారి 271.44 కోట్లు మాఫీ చేశారు. రెండోసారి 32406 మంది రైతులకు 312.43 కోట్లు మాఫీ అయ్యింది. మూడోసారి 21458 మంది రైతులకు 281.38 కోట్లు మాఫీ చేశారు. ఇంకా 12 వేల మందికి పైగానే మాఫీ కావాల్సి ఉంది. వనపర్తి జిల్లాలో మూడు దశల్లో 51,355 మంది రైతులకు 407.52 కోట్లు వేశారు. గద్వాల జిల్లాలో 49,684 మంది రైతులకు 427.71 కోట్లు అందజేశారు. నారాయణపేట జిల్లాలో 58,173 మంది రైతులకు 504.19 కోట్లు ఇచ్చారు.ఉమ్మడి జిల్లాలో ఇంకా 45 వేల మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంది.

### రైతుబరోసా ఏది ?

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బరోసా ఇవ్వడం లేదు. గత రబీ సీజన్‌లో రైతుబంధు ఆలస్యంగా ఇచ్చారు. ఖరీఫ్ మొదలయ్యి మూడు నెలలు కావస్తున్నా... రైతు బరోసా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారు.ఇప్పటికైనా ఇటు రుణ మాఫీ అటు రైతుబరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

### రుణమాఫీకి కుంటి సాకులు

ఉమ్మడి జిల్లాలో రైతు రుణమాఫీకి ప్రభుత్వం కుంటి సాకులు వెతుకుతోంది.పదేళ్లగా కుటుంబాలు విడిపోయిన వారికి ప్రభుత్వాలు రేషన్ కార్డులు ఇవ్వలేదు. దీంతో ఆస్తులు పంచుకున్నా... ఉమ్మడి కార్డులోనే ఉన్నారు.రుణాలు మాత్రం వేరువేరుగా తీసుకున్నారు. ఇప్పుడు రేషన్ పేరుతో రుణమాఫీ ఇవ్వకుండా నాన్చుతున్నారు. చాలా కుటుంబాలకు బ్యాంకు ఖాతాలకు ఆధార్‌కార్డు లింక్ చేయలేదు. రుణమాఫీ చేయడానికి ఇవన్ని సాకులుగా చూపుతున్నారు. ధరణి తర్వాత కొత్త పాసుపుస్తకాలు ఇవ్వలేదు. దీంతో బ్యాంకులో తీసుకున్న రుణానికి మాఫీ రావడం లేదు. ముఖ్యంగా ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాలో వేరు వేరు పేర్లు ఉండటం చేత రుణమాఫీ కాలేదు. ఆపరేటర్ చేసిన సాంకేతిక కారణాల చేత జరగని రుణమాఫీ అందరికి వర్తింప చేయాలని కోరుతున్నారు. రుణమాఫీ కాని వారు అనేక మంది ప్రయివేటులో వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు.

### షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసింది. 8 నెలల తర్వాత చిరతులు పెట్టి సగం మందికి రుణమాఫీ కోత విధించి. మొదట 37 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నామని చెప్పి ఆ తర్వాత 31 వేల కోట్ల పరిమితం చేసింది. రుణమాఫీ చేసే సమయంలో కేవలం 17 వేల కోట్లకే పరిమితం చేయడం ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వ భూములకు ఎగవేత రేషన్ కార్డు లేవని పేరుతో రుణమాఫీ ఆపేశారు. ఉమ్మడి కుటుంబంలో ఇద్దరికీ మించి పంట రుణముంటే మాఫీ వర్తింప చేయడం లేదు. అందుకే ఈనెల 29న జిల్లావ్యాప్తంగా రుణమాఫీ వర్తింపచేయాలని కోరుతూ ఆందోళన నిర్వహించ నున్నాం.రాష్ట్ర ప్రభుత్వం దిగి రాకపోతే మునుముందు ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తాం

ఏ రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

## సైబర్ నేరాల పట్ల అవగాహన



నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉడిత్యాల గ్రామంలో "సురక్ష పోలీసు కళాబృందం" వారి సామాజిక అవగాహన కార్యక్రమం.బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని బాలానగర్ ఎస్సై తిరుపాజీతో పాటు పోలీసు కళా బృందం సభ్యులు పాటలు, మాటలతో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని మోసం చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని తెలిపారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గంజాయి మొదలగు మత్తు పదార్థాల అక్రమ రవాణా వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందన్నారు. మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. కొంత మంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయి తో పాటు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలి పారు. అలాంటి నేరస్తులతో పాటు, మత్తు పదార్థా లను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని, సమాజంలోని మనందరం కలిసికట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో మహబూబ్ నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ డి.జానకి సంకల్పాన్ని ఎస్సై తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా ,అమ్మకాల సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ కు గానీ, జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360 కి గానీ drugfreembnr.pol ice@gmail. com మెయిల్ కి సమాచారం ఇవ్వగలరని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయని, ఎవరూ బాల్య వివాహా లు చేసుకోవద్దని,ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని కోరారు.బాలానగర్ ఎస్సై తిరుపాజి, పోలీసుకళాబృందం సభ్యులు డి.రాములు, జగదీష్, కె.శ్రీనివాసులు, శివరాములు పాల్గొన్నారు.

## జడ్చర్ల స్టడీ సెంటర్‌ను అధికారుల పరిశీలన



నవతెలంగాణ జడ్చర్ల

అడ్మిషన్ ల సంఖ్య పెంచాలని స్థానిక డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉన్న డా. బి. ఆర్ అంబేద్కర్ ఓఎం యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని మంగళవారం ఓపెన్ యూనివర్సిటీ పరీక్షల విభాగం అడిషనల్ కంట్రోలర్ డా. వెంకటేశ్వర్లు సందర్శించారు. వారితో పాటు ప్రొఫెసర్ పల్లవి, దయాకర్ లు కూడా ఉన్నారు. వీరిని అధ్యయన కేంద్రం సమన్వయకర్త డా. సదాశివయ్య పర్యావరణ హిత బొకేల తో స్వాగతమ్ పలికారు. అనంతరం వారు అధ్యయన కేంద్రం లోని రికార్డులను పరిశీలించారు. అడ్మిషన్ ప్రస్తుత స్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓపెన్ యూనివర్సిటీ అనేది గ్రామీణ ప్రాంత ప్రజలు, యువతీ యువకులకు ఉపయోగపడుతోందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించలేని వారికి చెంతకే దూరవిద్య ద్వారా విద్యను అందజేయాలని ముందుకెళ్తుందన్నారు. ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. చిన్న చిన్న ఉద్యోగాల్లో చేరిన వారు కూడా ఉన్నత విద్యను అభ్యసించి ప్రమోషన్ లు పొందవచ్చని తెలిపారు. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో డైరెక్టర్ ప్రొఫెసర్ పల్లవి మాట్లాడుతూ అంబేద్కర్ ఓఎం యూనివర్సిటీ లో జూమ్, యూట్యూబ్ ల ద్వారాకూడా విద్యను బోధిస్తూ యువతకు మరింత చేరువైందని పేర్కొన్నారు. ఓపెన్ యూనివర్సిటీ లో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఈ ఓపెన్ యూనివర్సిటీ లో సాంఘికశాస్త్రాలు, సైన్స్ విభాగాలు, సైకాలజీ, కామర్స్ లాంటి విభాగాలు ఉన్నాయన్నారు. పుస్తకాలు ఇంటికే పంపుతూ విద్యను పంచుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 103 డిగ్రీ కళాశాలలో ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కళాశాలలో ని బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ ను, తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించి మొక్క నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా.బి.సదాశివయ్య, జూనియర్ అసిస్టెంట్ నరసింహులు, కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరు మురళి
- కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు జానయ్య, హర్షవర్ధన్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్డ్ ఐఏఎస్ మురళి ప్రభుత్వానికి సూటిగా విన్నవించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వివి కన్వెన్షన్ హాల్ లో మంగళవారం తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టీఎల్ఎఫ్) నిర్వహించిన మిషన్ ఎడ్యుకేషన్- సెమినార్ కార్యక్రమం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్థాంతరంగా వారిని తొలగించడం చట్ట విరుద్ధమన్నారు.బోధన లేకుంటే విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి?, పేద నిరుపేద తల్లిదండ్రుల పిల్లలు ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. దశబ్ద కాలంగా పనిచేసిన వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఒకేషనల్ సెకండ్ పోస్ట్‌ను మంజూరు చేయాలన్నారు.మహిళా ఉద్యోగులకు ప్రత్యేక, ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. సూపర్ న్యూమరి పోస్టు ద్వారా 12 నెలల కన్సా లిడేట్ బేసిక్ పే 42 వేల రూ "లు అమలు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు జానయ్య, హర్షవర్ధన్ రెడ్డి, టీఎల్ఎఫ్ వ్యవస్థాపకులు కత్తి వెంకటస్వామి, అధ్యక్షులు రామకృష్ణ గెస్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం విన్నవించామన్నారు. కార్యక్రమంలో అతిథి అధ్యపక సంఘం,టీఎల్ఎఫ్ రాష్ట్ర నాయ కులు సదానందంగౌడ్, ఉమ్మడి మహబూబనగర్ జిల్లా అధ్యాపకులు కావలి కృష్ణ, బ్రహ్మం, బుచ్చయ్య,యాదయ్య జిల్లా మహిళా కన్వీనర్ హరిణి, విమల,శశికళ, కవిత, స్వర్ణలత, స్వప్న రజిత,శ్రీనివాసులు, భీమేష్,రమేష్,కిరణ్, సతీష్ కుమార్,మహేందర్ అతిథి ఆధ్యాపకులు ఉన్నారు.

## వాంతులు విరోచనాలతో వ్యక్తి మృతి

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని కొనగట్టు పల్లి గ్రామంలో వాంతులు విరేచ నాలతో వ్యక్తి మృతి చెందిన సంఘ టన మంగళవారం చోటు చేసు కున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటయ్య (84) సోమ వారం రాత్రి వాంతులు విరేచ నాలతో బాధపడుతూ జిల్లా ప్రభు త్వాస్పత్రిలో చేరాడు. పరిస్థితి విషమించడంతో చనిపోయాడని తెలిపారు. దీంతో గ్రామంలో వైద్య బృందం వాంతులు విరోచనాలపై పర్యవేక్షి స్తున్నారు జిల్లా మెడికల్ హెల్త్ అధికారి డాక్టర్ కృష్ణ గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు.అనంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, ఆశ కార్యకర్తలు ,బీఆర్ఎస్ నాయకులు బసిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ గా ఇటీవల ఎన్నికైన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డిని కల్వకుర్తి నియోజక వర్గానికి చెందిన పలువురు సింగల్ విండో చైర్మన్లు మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కల్వకుర్తి సింగల్ విండో అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్యామ్, రంగాపూర్ సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, చారగొండ సింగల్ విండో చైర్మన్ గురువయ్య, మిడ్జిల్ సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అల్వాల్ రెడ్డి తదితరులు విష్ణువర్ధన్ రెడ్డికి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కల్వకుర్తి ప్రాంతంలో సింగల్ విండో బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు అందించాలని ఈ సందర్భంగా ఆయనకు విజ్ఞప్తి చేశారు.

## బాల్య వివాహాలు చేయరాదు

నవతెలంగాణ- అచ్చంపేట

బాల్య వివాహాలు నిర్మూలన కోసం సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలని అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసులు అన్నారు మంగళ వారం సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో పద్మనపల్లి, లింగాల కేజీబీవీ పాఠశాలలోబాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ప్రతిజ్ఞ చేయించారు. సురాపుర్ గ్రామం లో బాల్య వివాహాలు చేయరాదన్నారు.ఎక్కడైనా బాల్యవివాహలు జరుగుతున్నట్లు తెలిసినా, చూసినా వెంటనే "చైల్డ్ లైన్" 1098 కి, పోలీస్ శాఖ-100కు, ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్య క్రమంలో పంచాయితీ కార్యదర్శి లలిత. అంగన్వాడీ టీచర్ మహ్మద్ బీ, శారద ఎస్ ఓ, రజిత,.వర్షత,హేమలత. సీరిష, హర్షన,. ప్రమీల.తది తరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేసుకోవాలి.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండలంలోని రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ నోడల అధికారి శిరీష కోరారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దకారపాముల గ్రామంలోని రైతు వేదికలో రుణమాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను నోడల్ అధికారి శిరీష తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తులను చేసుకుంటే వాటిని పరిశీలించి యాపులు అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సదా అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మల్లేష్,జానకి రాములు,అనిల్,రవి,సుధా తదితరులు పాల్గొన్నారు.

## బీసీల మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలో సెప్టెంబర్ 2న జరిగే బీసీల మహాధర్నా కార్యక్రమం గోడ పత్రిక మంగళవారం హైదరాబాదులో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలందరూ ఒక్కతాటిపైకి వచ్చి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కల్వకుర్తిలో జరిగే బీసీల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కులగనన పూర్తి చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన కోరారు. బీసీలను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాతం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్, జర్నలిస్టు సంఘం నాయకులు మేకల కృష్ణ, బీసీ నాయకులు అనిల్, మహేష్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**నవతెలంగాణ-మదనాపురం**

మదనాపురం మండల బీఆర్ఎస్ నాయకుడు కొత్తపల్లి అనిమోని మాసన్న తండ్రి లక్ష్మన్న అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకొని లక్ష్మన్న భౌతికకాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్టి యాదగిరి, మాజీ సర్పంచులు అరుణ రమేష్, శివశంకర్, డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు చాంద్ పాషా, ప్రవీణ్‌రెడ్డి, రాజ్‌కుమార్, బాలకృష్ణ, భరత్ భూషణ్, శివరాజ్, బాలరాజు, ఆంజనేయులు ఉన్నారు.

## కాలనీలోని సమస్యలను పరిష్కరించండి



**నవతెలంగాణ- ఆత్మకూరు**

పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల సమీపంలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలంటూ మంగళవారం కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం సమీపంలో గల కాలనీకి సరైన రోడ్డు లేక కొన్ని సంవత్సరాలుగా వర్షం నీటితో పాటు ఇండ్లల్లోని మురుగునీరు కాలనీ మొత్తం నిండిపోతుందని, దీంతో దోమలు, ఈగలు అధికమై వ్యాధుల బారిన పడుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, జమాల్, జుబేర్, అబ్దుల్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా.. డ్రామా కావొద్దు

- భూమాతతో రైతుల సమస్యలు పరిష్కారమయ్యేనా
- ధరణిపై వేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ




సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

**నవతెలంగాణ-వనపర్తి రూరల్**

చెరువుల ఆక్రమణ, అక్రమ కట్టడాల తొలగింపు కోసం చేపడ్తున్న హైడ్రా డ్రామా కావొద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ హైడ్రా చేపట్టిన కూల్చివేతలు ఆరంభ సూరత్వానికే పరిమితం కావొద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడారని వారి సమస్యలను పరిష్కరించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పేరుతో చట్టం చేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అంటున్నారన్నారు. దీని ద్వారా మరేమైనా సమస్యలు వస్తాయా అని పేద, గిరిజన, చిన్నకారు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కొత్త చట్టాలు పకడ్బందీగా అమలు చేయక పోతే ప్రభుత్వ భూములపై బడాబాబులు గ్యారెంటీ టైటిల్ పొందడంతో పాటు అక్రమాలు చట్టబద్ధ మయ్యే అవకాశం ఉందన్నారు. చట్టం అమలులో తగిన జాగ్రత్తలు తీసు కోకపోతే పేద రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిపై పై వేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భూమాతపై రైతులతో చర్చించాలన్నారు. కౌలు రైతుల సమస్యలు, అసైన్డ్ భూములు, కబ్జా అయిన భూములపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భూ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని అఖిలపక్షాన్ని పిలవాలన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగిస్తూ అసలు సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. ఇప్పటివరకు రెండు లక్షల వరకు రుణ మాఫీ జరిగిందని 18 వేల కోట్ల రూపాయలను జమ చేశామంటూ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ప్రకటించారని ఇంకా రూ.31 వేల కోట్ల జమ చేస్తామంటున్నారన్నారు. ఇంకా 40 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని, రెండు లక్షల లోపు అందరికీ రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతు భరోసా అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలన్నారు. 73 షెడ్యూల్ ప్రకారం పరిశ్రమల్లోని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయా లన్నారు. హైడ్రా ద్వారా అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న తీరు చాలా బాగుందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు, కబ్జాదారులపై చర్యలు తీసుకుంటున్నట్లు హడావిడి చేసి వదిలేసిందని అలాగే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైడ్రాను వదిలేయకుండా కొనసాగించాలన్నారు. హైడ్రా స్వాధీనం చేసుకున్న భూములను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించేది సీపీఎం పార్టీయేనని, గతంలో కేసీఆర్ జిల్లాల పర్యటనకు వస్తే సీపీఎం నాయకులను అరెస్టు చేసేదని ఇప్పుడు కూడా రేవంత్‌రెడ్డి వెళ్తే అరెస్టులు తప్పడం లేదన్నారు. ఎవరు అధికారంలో ఉన్న ప్రజా సమస్యలపై మాట్లాడేది మాత్రం సీపీఎం నాయకులేనని ప్రజలకు అర్థమవుతుందన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 29న రెవెన్యూ కార్యాలయాల వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి. జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, జి.ఎస్.గోపి, జిల్లా నాయకులు ఎ.రాజు, ఏ.కృష్ణయ్య, ఆర్ఎన్. రమేష్, ఎస్.రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి

- ఎస్పీ రావుల గిరిధర్
- ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ సందర్శన



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ గిరిధర్

**నవతెలంగాణ-ఆత్మకూర్**

ప్రభుత్వాలు అమలు చేస్తున్న కొత్తచట్టాలపై సమగ్ర అవగాహన ఉండాలని ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. పలు కేసుల వివరాలను ఎస్సై నరేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సిబ్బంది బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని, పోక్సో కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోజువారి పురోగతి సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలని, అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట సీఐ శివకుమార్ ఉన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన



చట్టాల గురించి వివరిస్తున్న భరోసా కేంద్రం సభ్యులు

**నవతెలంగాణ-ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణిహై స్కూల్‌లో మంగళవారం జిల్లా మహిళా సాధికారిత, పోలీస్ శాఖ భరోసా సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సెలర్లు శ్రీవాణి, సలోమి విద్యార్థులకు ఫోక్సో చట్టం, బాల్యవివాహాలు, బాలల హక్కులు తదితర చట్టాలగురించి వివరించారు. విద్యార్థినులు, మహిళలు వేదింపులకు గురైనా, ఎలాంటి సమస్య వచ్చినా 181, లేదా 1098 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ లత, అభిలాష్, ఉపాధ్యాయులు రాఘవేంద్ర, వెంకటేష్, మహేందర్, పరమేశ్ , రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు

**నవతెలంగాణ- వనపర్తి రూరల్**

రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాబర్ట్ మాట్లాడుతూ రైతు రుణమాఫీకి రాష్ట్రంలో 43 లక్షల పైగా రైతులు అర్హత ఉన్నా ఆగస్టు 15 నాటికి 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. సహకార బ్యాంకుల అధికారులు రైతుల అప్పుల వివరాలను ప్రభుత్వానికి పంపలేదని, రైతుల రుణమాఫీకి ప్రభుత్వం నిధులు విడుదల చేసినా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలామంది రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, మాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ ఎం.నగేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ, ఏఐవైఎఫ్, సీపీఐ నాయకులు జే.రమేష్, శ్రీహరి,గోపాలకృష్ణ, మహేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## డీ అడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయాలి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌బాషా

**నవతెలంగాణ -వనపర్తి రూరల్**

తెలంగాణ రాష్ట్రం, జిల్లాలో డ్రగ్ కల్చర్ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం డిఅడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. చాప కింద నీరులా విస్తరిస్తున్న డ్రగ్స్ కల్చర్ తో యువత ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల్లో యాంటీ డ్రక్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. డ్రక్స్‌కు బానిసైనవారిని దానిని నుండి బయటపడేందుకు దోహదపడే డి అడిక్షన్ కేంద్రాలను బలోపేతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన గంజాయి మాఫియాను అరికట్టడానికి పాలకులు చిత్తశుద్ధితో పనిచేసి యువతను కాపాడాలని ఆయన కోరారు. అదేవిధంగా బస్తీలు, విద్యాసంస్థల సమీపాల్లో పోలీసుల నిఘా పెంచాలని కోరారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

- జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



గాంధీ చౌక్‌లో ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్‌నాయకులు, విద్యార్థులు

**నవతెలంగాణ- ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల నుంచి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.రాఘవ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మూత్రశాలలు లేక పోవడంతో విద్యార్థులు కళాశాల బయటికి వెళాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పట్టికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థులతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి, రమేష్ మండల నాయకులు భాను, ప్రణయ్, రోహిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి

**నవతెలంగాణ- ఆత్మకూరు**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఏఐటీయూసీ నాయకులు మంగళవారం జిల్లా కేంద్రంలో డీఎల్‌పీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీహరి, గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల మొదటి వారంలోని జీతాలు చెల్లించాలని, కార్మికులకు కనీస వేతన 26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వమే గ్రామపంచాయతీ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు రూ. 40 లక్షలు చెల్లించాలని, కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామ పచాయతీ కార్మికులకు పెను భారంగా, శాపంగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని,. చదువుకున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు నారాయణ, శాంతన్న, శ్రీను, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**నవతెలంగాణ-మదనాపురం**

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద రూ.52 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు మంగళవారం ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అంటూ డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద సరియైన వసతులు కల్పించకుండా నిధులను దుర్వినియోగం చేసిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి రేవంత్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, నాయకులు వెంకట్ నారాయణ, నాగన్న యాదవ్, వడ్డే కృష్ణ, ఖాజా మైనద్దిన్, చెట్ల సాయిలు, మహదేవన్‌గౌడ్, వడ్డే రాములు, వేమన్న, సత్యశీలరెడ్డి, తూము విజయ్, మన్యంకొండ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సమస్యలు తలెత్తకుండా చూడాలి

గ్రామాల్లో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే జీఎంఆర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని శంకరమ్మపేట సరళాసాగర్ అతిథి గృహంలో ఆయా శాఖల అధికారులు, గ్రామాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ నాయకులు ప్రజా సమస్యలగురించి తమ దృష్టికి తెచ్చే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏఈఓకు సన్మానం



**నవతెలంగాణ -వీపనగండ్ల**

మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం బదిలీపై వెళ్తున్న ఏఈఓ శివ, మండల వ్యవసాయాధికారి డాకేశ్వర్ గౌడ్‌లను సిబ్బంది, రైతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఈఓ రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు









**నవతెలంగాణ-పెబ్బేరు/ వీపనగండ్ల/ మదనాపురం**

పెబ్బేరు, శ్రీరంగాపూర్, మదనాపూర్ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనం కుండలను ఎత్తుకొని డప్పు వాయిద్యాల మధ్య వీధుల్లో ఊరేగుతూ అమ్మవారి ఆలయాలకు చేరుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లా పాపలను చల్లంగా చూడాలని, పాడి పంటలు భాగా పండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వీపన గండ్ల మం డల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో మంగళవారం పెద్దమ్మ, సుంకులమ్మ బోనాల పండుగను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూర్యవంశం ఈశ్వరమ్మ వెంకటస్వామి, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | ఆగస్టు 28, 2024 | www.navatelangana.com
3

## నేడు ఇంటర్ విద్యార్థులకు స్పాట్ కౌన్సిలింగ్

**నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి**

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కళాశాలలో మిగిలిన ఖాళీలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అకుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన ఖాళీల 2024-25 సంవత్సరానికి కాను వివరాలు బైపీసీలో ఎస్సీలకు-12, ఎస్టీలకు-2, బీసీలకు-4, ఓసీకి-1, ఎస్సీసీ-1 మైనార్టీకి-1 ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. బుధవారం జరిగే కౌన్సిలింగ్‌కు వచ్చే విద్యార్థులు టీసి, బోనాఫైడ్, క్యాస్ట్, ఆదాయ సర్టిఫికెట్, ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఆధార్ కార్డును, ఫోటోలు తీసుకొని హాజర్ కావాలని ఆయన కోరారు.

## 'లా' గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులు స్వీకరణ

**నవతెలంగాణ-కందనూలు**

2024-25 సంవత్సరానికి గాను పరిపాలన న్యాయ శాస్త్రంలో శిక్షణ పొందుటకు గాను నాగర్‌కర్నూల్ జిల్లా వాస్తవ్యులైన వెనుకబడిన తరగతులకు చెందిన 'లా' గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పరిపాలన న్యాయ శాస్త్రంలో శిక్షణ పొందుటకు అభ్యర్థులు ఈ క్రింద చూపబడిన నిబంధనలకు లోబడి ఎంపిక చేయబడతారు. భారతదేశంలో కేంద్ర చట్టం, ప్రొవిసియల్ చట్టం లేదా రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన లేదా చేర్చబడిన ఏ యూనివర్సిటీ నుండి అయినా, కేంద్ర విశ్వవిద్యాలయ గ్రాండ్స్ కమిషన్ గుర్తించిన విద్యా సంస్థల నుండి అయినా 'లా' డిగ్రీ హోల్డర్ అయి ఉండాలి. జులై 1, 2024 నాటికి 23ఏళ్ల నిండి ఉండాలి. 35ఏళ్లకు మించి ఉండరాదు. అభ్యర్థి గతంలో ఈ సౌకర్యం వినియోగించుకొని ఉండరాదు. అభ్యర్థి తల్లిదండ్రుల/సంరక్షకుల ఆదాయం ఏడాదికి రూరల్ ఏరియా రూ.1లక్ష 50వేలకు మించ కూడదు, అర్బన్ ఏరియా రూ.2లక్షలకు మించకూడదు. అభ్యర్థులు బార్ కౌన్సిల్లో 3 నుండి 7ఏళ్ల పనిచేసిన అనుభవం ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు మూడేళ్ల శిక్షణ కాలంలో దిగువ చూపిన ఆర్థిక సహాయం కల్పించబడుతుంది. నలుగురు అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయబడును. ఎంపికైన అభ్యర్థులు, శిక్షణ కోసం జిల్లాలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్/గవర్నమెంట్ ప్లీడర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు అనుబంధం చేయబడతారు. కావున ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారాలను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం, కలెక్టర్ భవనం (ఐడీసీ), బిల్డింగ్ రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్-13, నాగర్‌కర్నూల్‌లో ఆగస్టు నుండి సెప్టెంబర్ 6 వరకు పొంది, పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలతో పాటు సొంత చిరునామ కలిగిన 2 ఇన్వలెఫ్ కవర్లను జతచేసి సెప్టెంబర్ 9 సాయంత్రం 5గంటలలోగా జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారికి అందజేయాలి.

## స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నవతెలంగాణ-కందనూలు**

నాగర్‌కర్నూల్ పట్టణ స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. పట్టణంలో స్వర్ణకార సంఘం మంగళవారం నిర్వహించిన సమావేశంలో కొండోజు ప్రతాప్ చారిని అధ్యక్షులుగా, బొమ్మోజు రాజు చారి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ పాటుపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కందుకూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కొండోజు రవీంద్ర చారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతూజు విష్ణుమూర్తి చారి. రమేష్ చారి, కేశవాచారి, పోలో రజిత, మూర్తి, అశోక్ చారి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి**

మండలం పరిధిలోని మారేడు మాన్ దిన్నే గ్రామానికి చెందిన తమటం జ్యోతి అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స చేయించుకోవడానికి వీలు లేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి రూ.29వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించారు. చెక్కును మంగళవారం మాజీ ఎంపీటీసీ తమటం వెంకటస్వామి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బాలు నాయక్, సూర్య ప్రతాప్ గౌడ్, ముఖ్య అనుచరుడు బొల్గం చిన్న బాలరాజులు బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో వేడుకరావుపల్లి తాండా విద్యా కమిటీ చైర్మన్ శ్రీను నాయక్, యాదవ్ సంఘం అధ్యక్షుడు శంకర్ యాదవ్, తెలుగు సంఘం అధ్యక్షుడు రెణయ్య, సందు జగన్, గన్నోజు బ్రహ్మయ్య, కొమ్ము నిరంజన్, వంకేశ్వరం శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా జొన్నల బోగుడ గ్రామానికి చెందిన మూడవత్ దేవికి రూ.57వేలు, రాత్లావత్ సోమ్లాకి రూ.45 వేల చెక్కులను బాధితులకు అందజేశారు. చెక్కులను మంజూరి చేయించిన మంత్రి జూపల్లికి, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడుకు, గ్రామ కాంగ్రెస్ నాయకులకు బాధ్యత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జూపల్లి యువసేన నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**నవతెలంగాణ - కల్వకుర్తి**



కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో కాసోజు వెంకట్ నారాయణ చారి (వడ్ల చిన్నోడు) (48) అకస్మాత్తుగా మరణించాడు. మృతి విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య వెంకట్ నారాయణ చారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఆర్థికసాయం చేసిన వారిలో మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య రూ.3వేలు, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, ముత్యాల నరేష్, విష్ణువర్ధన్ రెడ్డి, చెంది ప్రశాంత్, కోదండపాణి, ఎల్ఐసి శీను గౌడ్ వెయ్యి రూపాయల చొప్పున, మాజీ వార్డు సభ్యులు అంజనేయులు, ముత్యాల రమేష్, వెంకటయ్య, మల్లయ్య, ఆటో జంగయ్య, నాప శివసేన, ఆటో శ్రీను, తాడేం జంగయ్య రూ.500 చొప్పున, కల్వకుర్తి బీజేపీ రాంరెడ్డి రూ.2వేలు, ప్రశాంత్ రెడ్డి రూ.2వేలు మొత్తం రూ.17వేలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య జ్యోతికి అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎముక ఈదమయ్య, ఎ.యాదయ్య, పి.శేఖర్ గౌడ్, సీ.మల్లయ్య పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి : కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-ఊరుకొండ**



ఆపదలో ఉన్న వారికి తనవంతు సహాయం అందించి ఆదుకుంటున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్‌రెడ్డి ఆపద్బాంధవుడని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాద్గుల చిన్నలింగమ్మ(50) అనారోగ్యంలో మరణించిన విషయం రాచాలపల్లి కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి ద్వారా తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రాచాలపల్లి మాజీ సర్పంచ్ గంగాపురం విజయమ్మ నాయకులు శ్రీధర్ రెడ్డి ద్వారా రూ.5వేలు, అదేవిధంగా ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన దుబ్బ పెంట య్య(50) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి రూ.5వేలు, శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బెక్కేరి రాజశేఖర రెడ్డి రూ.5వేలు తక్షణ సాయం అందజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, బాలరాజ్ గౌడ్, జంగయ్య గౌడ్, బాలస్వామి, వెంకటయ్య గౌడ్, బన్నీ రాచాలపల్లి మాజీ వార్డు మెంబర్ నరేష్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, కృష్ణ, రాజు, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి : డీఈఓ

**నవతెలంగాణ-కల్వకుర్తి**



విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. మండలంలోని తాండ్ర జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజల సహకారాలు పూర్తిస్థాయిలో అందించాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే పద్ధతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని, ప్రతి విద్యార్థి పరిశుద్ధతపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి
- డెంగ్యూ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నవతెలంగాణ-అచ్చంపేట**

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఏజెన్సీ పల్లె ప్రజలకు పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టంగా కృషి చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఔట్ పేషెంట్ రిజిష్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ బెడ్స్, తదితర వాటిని పరిశీలించారు. ప్రతీరోజూ ఎంత మంది రోగులు ఆరోగ్య కేంద్రానికి వస్తారు..? ఎలా వైద్యం అందిస్తారు..? ఎన్ని శాంపిల్స్‌ను పరీక్షలకు పంపిస్తారనే వివరాలను సంబంధిత మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని, వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా విభాగాల వారీగా అందిస్తున్న వైద్య సేవల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఓపీ రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. డెంగ్యూ కేసులపై కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని కేసులు రిజిష్టరయ్యాయి. ఎంత మంది మెరుగయ్యారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని 24గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి, అమ్రాబాద్ తహసిల్దార్, వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.



## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టాలి : కలెక్టర్

- ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై కలెక్టర్ అసంతృప్తి

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి, అప్పాపూర్, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భోజనశాల, పరిసరాలు, స్టోర్ రూమ్ నిర్వాణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో చెంచు విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. విద్యార్థులను వసతులు సౌకర్యాలు సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని స్టోర్ రూమ్‌ని పరిశీలించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, స్టోర్ రూమ్‌లో పరిశుభ్రతను పాటించి క్రమ పద్ధతిలో అమర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిద్రిస్తున్న డార్మెటరీ హాల్‌ను సందర్శించి వసతులను పరిశీలించారు. విద్యార్థులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సబ్జెక్టులపై ప్రశ్నలను అడిగారు.సబ్జెక్టుల్లో కాస్త వెనుకబడినట్లు గుర్తించిన కలెక్టర్ స్పెషల్ క్లాసులు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కి సూచించారు. పుల్లాయపల్లిలో చెంచులు నూతనంగా నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ప్రతి విద్యార్థిలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి, అమ్రాబాద్ తహసిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.



# షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు



**నవతెలంగాణ-కందనూలు**

రుణమాఫీకి ఎలాంటి షరతులు లేకుండా రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అయినా కూడా ఇంకా రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 55శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల వ్యవసాయ రుణాలు రూ.31వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.17,933 కోట్ల మాఫీ చేశారన్నారు. ఇంకా రూ.13వేల కోట్లు రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందని, రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు నేటికీ మాఫీ చేయలేదన్నారు. అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని, రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ అయిన రైతులకు బ్యాంకర్ల ద్వారా వెంటనే కొత్త రుణాలు ఇప్పించే విధంగా జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి, కలెక్టర్ ప్రయత్నించాలన్నారు. రైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని, బ్యాంకు రుణ ఖాతాలో తప్పులు ఉన్నాయని, వేరే వారికి ఆధార్ కార్డు లింక్ అయిందని, కుటుంబంలో ఎక్కువ ఉన్నారని, పాస్ పుస్తకంలో తప్పు ఉందని పలు రకాల సాంకేతిక కారణాలు రావడంతో లక్షలాది మందికి మాఫీ కాలేదన్నారు. వీటన్నిటిని సరిచేసి ఈ నెల చివరి వరకు మాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రుణమాఫీ అయ్యేంతవరకు దశలవారీగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి.బాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.దేశీయ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, ఎండీ.మాలిక్, తిరుపతిరెడ్డి, బాలరాజు, రైతు సంఘం నాయకులు కురుమయ్య కార్తీక్, లింగం, క్రాంతి, రైతులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కలెక్టర్ కార్యాలయ ఏవో చంద్రశేఖర్‌కి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణాజి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, రైతు సంఘం జిల్లా నాయకులు కొండన్న గౌడ్, ఎండీ.కుతుబుద్దీన్, వి.రవీందర్, డి.వెంకటస్వామి, ఎం.పర్వతాలు, ఎస్.ఆంజనేయులు, కృష్ణయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, సాలె ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి టౌన్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట మంగళవారం రైతులతో ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డిఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రఘుమా రెడ్డి, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, లింగమయ్య శ్రీశైలం, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**నవతెలంగాణ-తాడూర్**

మండల పరిధిలోని యాదిరెడ్డిపల్లి తాడూరు, అంతారం తదితర గ్రామాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మేకపోతులు, కోడిపుంజులు, డప్పుల దరువులతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మకు బోనాలు సమర్పించి మొక్కుబడు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లయ్య, గడ్డం రాములు, బాలస్వామి, ఏపూరి స్వామి, బాలరాజ్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, గడ్డం రామకృష్ణ, గడ్డం ఆంజనేయులు పాల్గొన్నారు.







**పెద్దకొత్తపల్లి :** మండల పరిధిలోని పెదకారు పాముల, పెద్దకొత్తపల్లి, ఆదిరాల, మారేడు మాన్ దీన్నే, జొన్నల బొగుడ, ముష్టిపల్లి తదితర గ్రామాలలో మంగళవారం గ్రామాలలోని అన్ని కులాల వారి, సంఘాలవారి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పు, వాయిద్యాలతో, పోతురాజుల విన్యాసాలతో పోచమ్మ గుడి దగ్గరికి వెళ్లి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని రైతు సంఘం నాయకులు, పలు పార్టీల, కులసంఘ నాయకులు మహిళలున్నారు.




**పెంట్లవెల్లి :** మండలంలోని మంచాలకట్టలో మంగళవారం సుంకులమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. గతం నుండి ఊరు క్షేమం తమ పంట పొలాలు సుభిక్షంగా పండాలని పూర్వీకులు ప్రతి ఏటా సుంకులమ్మకు మొక్కులు చెల్లించుకుంటారని. అదే ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. డబ్బులు, బాణాసంచాతో బోనం ఎత్తి సుంకులమ్మకు యాటలు, కోళ్లు సమర్పించారు.

# అంతుచిక్కని అడవి జంతువులు... బలైపోతున్న మూగజీవాలు

- నష్టపోతున్న రైతన్నలు

**నవతెలంగాణ-ఊరుకొండ**

మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అంతుచిక్కని అడవి జంతువులు అలజడి రేపుతున్నాయనీ.. మేకల షెడ్లలోకి దూకి మేకలపై దాడి చేసి అతి కిరాతకంగా చంపడంతో మేకల, గొర్రెల పెంపకం దారులు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రెండు రోజుల వ్యవధిలోనే 14 మేకలను హతమార్చి రైతులకు లక్షల్లో నష్టాన్ని కలిగించాయి. అయితే కొంతమంది చిరుతపులి దాడి చేసిందని.. మరి కొంతమంది హైనా దాడి చేసిందని.. ఫారెస్ట్ అధికారులు బంగారు తోడేలు దాడి చేసి ఉంటుందని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గతంలో కూడా మండలంలోని పలు గ్రామాల్లో గుర్తు తెలియని అడవి జంతువులు మూగజీవాలైన గొర్రెలు, మేకలపై దాడి చేసి చంపిన దాఖలాలు లేకపోలేదు. ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం నామ మాత్రంగా ప్రమాదాలు జరిగినప్పుడు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలన చేస్తున్నారు తప్ప, అడవి జంతువులను మాత్రం పట్టుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాల పైన ఆధారపడి జీవనం కొనసాగి స్తున్న రైతులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లిం చాలని, అడవి జంతువు సంచరిస్తున్న ప్రాంతాలలో ఫారెస్ట్ అధికారులు సీసీ కెమెరాలు, బోన్‌లు ఏర్పాటు చేసి వాటిని పట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

మండలంలోని బొమ్మరాశిపల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి గుర్తు తెలియని అడవిజంతువు దాడిలో 12 మూగజీవాలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్న విషయం విధితమే. మళ్లీ ఆదివారం రాత్రి అదే మేకల మందలో దాడి చేసి మరో రెండు మేకలను అడవి జంతువులు బలి తీసుకున్నాయి. సోమవారం రాత్రి అదే గ్రామానికి చెందిన పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ పొలంలో ఆవు దూడను, ఐదు కోళ్లను దాడి చేసి చంపేశాయి. స్థానికులు, బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన బొమ్మసాని లక్ష్మయ్య అనే రైతుకు చెందిన 12 మేకలు, బొమ్మసాని ఆంజనేయులుకు చెందిన 2 మేకలు, శ్రీశైలానికి చెందిన లేగ దూడను గుర్తు తెలియని అడవి జంతువులు దాడిచేసి చంపాయి. బొమ్మరాశి పల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో గల రేకుల షెడ్డులో మేకలను కట్టేసి తమ ఇళ్లకు వెళ్లారు. శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని అడవి జంతువు 12 మేకలపై దాడి చేసి చంపేసినట్లు బాధితులు తెలిపారు. బాధిత రైతుల ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకటరమణ, ఫారెస్ట్ వాచర్ చంద్రుడు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చుట్టుపక్కల ఉన్న అడవి జంతువు కాలి జాడలను గుర్తించి పైఅధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అడవి జంతువు పాదాల గుర్తులు గమనించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దేవరాజు దాడి చేసిన విధానం, పాదముద్రల ఆధారంగా ఆ జంతువు తోడేలు జాతికి చెందిందని.. బంగారు తోడేలు (గోల్డ్ ఉల్ఫ్)గా అనిపిస్తుందని తెలిపినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. లక్షల్లో నష్టపోయిన బాధిత రైతులకు ప్రభుత్వం ద్వారా సాయం అందించాలని గ్రామ పెద్దలు శేఖర్ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు కోరారు. సంఘటన స్థలానికి వెటర్నరీ సిబ్బంది చేరుకొని వివరాలు సేకరించారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

**నవతెలంగాణ-కల్వకుర్తి**



భవన నిర్మాణం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులు టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో భావన నిర్మాణ కార్మికుల సంఘం పోరాటం ఫలితంగా 2007లో చట్టం చేసి 2009లో ఇంప్లిమెంటేషన్ చేశారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ప్రమాదంలో చనిపోయిన, ప్రమాదంలో గాయపడిన కార్మికులకు అందించాల్సిన నష్టపరిహారం గత ప్రభుత్వం పెంచలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ సంక్షేమ బోర్డు నిధులను టెండర్ల పేరుతో ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ప్రయత్నించడం సరైనది కాదన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు, దర్శన్ రెడ్డి, యాదయ్య, చారి, కిష్టయ్య ఉన్నారు.

## అర్హులంతా ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

- తహసీల్దారు శ్రీరాములు



**నవతెలంగాణ-బిజినేపల్లి**

అర్హులంతా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దారు జనుంపల్లి శ్రీరాములు కోరారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఓటుహక్కు నమోదుపై బీఎల్ఓలకు అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల పరిధిలో ఉన్న 64 బూత్లకు బీఎల్ఓలను నియమించి ఆయా గ్రామాల్లో 2025, జనవరి ఒకటి లోపు 18ఏళ్ల నిండే యువతీ, యువకులకు ఓటుహక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటుహక్కు నమోదుకు ఫారం-6 దరఖాస్తు నింపి సంబంధిత బీఎల్ఓకు గానీ ఎన్నికల సంఘం యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో గిద్దావరి బాలరాజు, బీఎల్ఓలు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలిసిన దివాకర్ గౌడ్

**నవతెలంగాణ - ఊరుకొండ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల్లో అఖండ విజయం సాధించి ఎన్‌డీఏ ప్రభుత్వంలో 4వ సారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన తన రాజకీయ గురువు నారా చంద్రబాబు నాయుడును ఊరుకొండ మండలం మాదారం గ్రామానికి చెందిన బొల్గం దివాకర్ గౌడ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలలు శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గెల్వలంబ రథోత్సవం

**నవతెలంగాణ-వంగూరు**

శనివారం నుండి 28 వరకు జరిగిన గెల్వలంబ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవాన్ని వేద పండితులచే మంత్రచారణతో పాటు రథోత్సవానికి వివిధ పూలమాలతో అలంకరించి సిల్కేశ్వరం రాజన్న అనే పండితుడిని రథోత్సవంపై కూర్చోబెట్టి గెల్వలంబ మాత దేవాలయం చుట్టూ ఐదు రౌండ్లు విజయవంతం చేసినందుకు ఆలయ చైర్మన్ వెంకటస్వామి భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల కుల పెద్దలు, పండితులు అందరూ పాల్గొన్నారు.



## కరపత్రాలు విడుదల



**నవతెలంగాణ - ధన్వాద**

జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు దినేష్ వర్మ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగా హన సదస్సు సంబంధించిన కరపత్రాలను నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య, నారాయణపేట అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఎర్ల కుర్మయ్య, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గోపాల్, నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు గణేష్, అ సెంబ్లీ ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, జిల్లా నాయకులు గజలప్ప,సందకృష్ణ , జిందప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నవతెలంగాణ - నారాయణపేట**

నారాయణపేట మండలంలోని లోకాయపల్లి ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీకృష్ణ స్వామి ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సోమవారం అర్ధరాత్రి శ్రీకృష్ణ డోలారోహణం, మంగళవారం ఉదయం 10 గం గోపూజ, అనంతరం అన్నదానం నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా శ్రావణ మాసంలో జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు నారాయణపేట పట్టణ ప్రజలు భక్తులు, మహిళలు, పిల్లలు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయం కాలం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలప్ప కాం ట్రాక్టర్, తిప్పమోల గోపాల్ మాజీ కౌన్సిలర్, జీ. చిన్నయ్య మేస్త్రి, ఎస్. బాలప్ప, బి. నర్సింలు పాల్గొన్నారు.

## మహాధర్నకు తరలిన..
## టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు



**నవతెలంగాణ - మాగనర్**

కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో దళితుల పెళ్లిని అడ్డుకొని అవమానపరిచి దేవాలయం లోపలికి రానివ్వకుండా మూసివేసిన పూజారిని , ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణి నీ వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలని తలపెట్టిన మహాధర్నకు మాగనూరు నుంచి టీఎస్ ఎంఆర్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సుతారి కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పాలి వెంకటేష్, అడవి సత్యారం గ్రామ అధ్యక్షుడు నరసింహ, తిమ్మప్ప , లచ్చప్ప, రమేష్,వడ్వాడ్ గ్రామఅధ్యక్షుడు డీలర్ హనుమంతు, దత్తు, సిద్ధు పాల్గొన్నారు.

## దిచక్రవాహనదారులు విధిగా ..
## హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ



**నవ తెలంగాణ - క్రిష్ణా**

రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ద్విచక్ర వాహన దారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని క్రిష్ణా ఎస్సై నవీద్ సూచించారు. మంగళవారం మండ లంలోని కృష్ణ ప్రధాన రహదారుల పై ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు, ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ప్రమాదాలు జరగ కుండా హీరో మోటో అధునాతన టెక్నాలజీ తో ద్విచక్ర వాహనాన్ని రూపొం దించడం అభినందనీయం అని అన్నారు. వాహనదారులు తప్పని సరి హెల్మె ట్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలను ఉంచుకోవాలని, ఇన్సూ రెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపరాదని సూచించారు.

## విద్యార్థులకు క్రీడాపోటీలు

**నవతెలంగాణ - మాగనూర్**

మాగనూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూర్ 29 ఆగస్టు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మూడు రోజులు క్రీడా సంబురాల్లో భాగంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దృఢత్వ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే విద్యార్థులకు రిక్రియేషన్ క్రీడలు అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యా యులు మురళీధర్ రెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాకేష్ శర్మ, ఉపాధ్యా యులు వెంకటస్వామి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్‌కు ఘన సన్మానం



**వతెలంగాణ - నారాయణపేట**

నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ నారాయణపేట జిల్లా నుంచి హైదరాబాద్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై ఘనంగా సన్మానించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఈ జిల్లాకు అందించిన సేవలు, జిల్లా అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఈ రెండేళ్ళలో జిల్లాకు చేసిన పనులు చాలా ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో అదనపు కలెక్టర్ పాత్ర ఎంతో కీలకంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా.. రుణమాఫీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, అంజిలయ్య గౌడ్



**నవ తెలంగాణ - నారాయణపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకో వడంతో రైతులకు రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో చాలామంది రైతులు రుణాలు పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో లక్ష మూడు వేల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే 58 వేల మందికి మాత్రమే రుణమాఫీ వచ్చిందని, మిగిలిన వారికి అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు.రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధనలను తొలగి ంచాలని డిమాండ్ చేశారు. పట్టేదారు పాసుపుస్తకం లేకు ండా పహానీలతో బ్యాంకు రుణం పొందిన రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. రెండు లక్షల రూపా యలు పైనా ఉన్నవారికి కూడా రెండు లక్షల రూపాయాలు రుణమాఫీ వర్తింప చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జులై 15 రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో నెంబర్ 567 సవరించాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షులు బాలప్ప ఈ ధర్నాకు మద్దతు తెలిపి ప్రసంగించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ధర్నా శిబిరంకు హాజరైన తహసీల్దార్ అమరేందర్ కృష్ణ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్, రైతు సంఘంనాయకులునరసింహులు,నారాయణ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్




**నవ తెలంగాణ - నారాయణపేట**

సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని తప్పుడు మార్గాలను ఎంచుకొని వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని సైబర్ నేరాల నుంచి బయటపడాలంటే అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ యూనిట్స్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి.. వాటి పట్ల ప్రజలు, యువత ఎట్ల మోసపోతున్నారు.. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందుతున్నామని అంతేవేగంగా సైబర్ నేరగాళ్లు సైబర్ మోసాలు చేస్తున్నారని అన్నారు. మోసపోయే వాళ్ళు ఉన్నంత వరకు మోసం చేస్తూనే ఉంటారని అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్బుక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానిత లింకులను ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయరాదని, ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, కొత్త వ్యక్తుల నుంచి వీడియో కాల్స్ వస్తే సాధ్యమైనంతవరకు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం మంచిదని, ఒకవేళ లిఫ్ట్ చేస్తే ఫ్రంట్ కెమెరాకు చేతులు అడ్డం పెట్టాలని, ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా అప్పులు తీసుకోరాదు, మాట్రి మొనీ అప్స్ లో ఫోటోలను అప్లోడ్ చేయరాదు మీ ఫోటోలను న్యూడ్ గా తయారుచేసి మీ బంధువులకు పంపిస్తామని, యూట్యూబ్లో అప్లోడ్ చేస్తామంటూ ఇబ్బంది పెడతారని పేర్కొన్నారు. కేవైసీ అప్డేట్ చేయాలంటే ప్రత్యక్షంగా బ్యాంకుకు వెళ్లి చేసుకోవాలని సూ చించారు. కుమారుడు లేదా కూతురు అరెస్టై మా కస్టడీలో ఉన్నారని కేసు లేకుండా వదిలేయాలంటే డబ్బు పంపండి అని సీబీఐ, ముంబై పోలీస్, కస్టమ్స్, ఈడి అధికారులం అంటూ వచ్చే ఫోన్ కాల్స్ కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఏ పోలీస్ కానీ, మరి ఇతర దర్యాప్తు సంస్థలు గాని ఇతర అధికారులు గానీ డబ్బు అడగరాని ప్రతి ఒక్కరు గ్రహించాలని తెలిపారు. మోస పోవడానికి ప్రధాన కారణం (డోపమైన్) ఆత్మ సంతృప్తి, అత్యాశ, ఏదైనా మన ఫోన్లో చూసిన వెంటనే లైక్ చేయడం షేర్ చేయడం వల్ల, సులువుగా డబ్బులు సంపాధించాలని, తొం దరగా కోటీశ్వరులు కావాలని అత్యాశ ఉండడం వల్ల సైబర్ నేరాగాళ్ళు వేసే ఎరా కు గురై మోస పోవడం జరుగుతుందని అన్నారు. డబ్బులు సు లువుగా సంపాధించాలని అత్యాశ ఉండరాదని, సైబర్ నేరాలను అరికట్టాలంటే అవగాహన, అప్ర మత్తత ఒకటే మార్గమని, ఒకవేళ సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు, ఎన్‌ఆర్పి పోర్టల్ ( www.cybercrime.gov.in) సైట్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందించి న్యాయం చేస్తారని సూచించారు.



# పూజారి చక్రపాణిని అరెస్టు చేయాలి

- ప్రజా సంఘాల నాయకులు డీ. చంద్రశేఖర్



**నవ తెలంగాణ - క్రిష్ణా**

దళితుల పెళ్లిని గుడిలో జరగనివ్వకుండ అడ్డుకున్నా చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించే వరకు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో న్యాయం కోసం పోరాడుతూనే ఉంటామని కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు డీ. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు డీ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు .భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడుస్తున్న దళితులపై అత్యాచారాలు, హత్యలు, అంటరానితనం, వివక్షత, దాడులు పెరిగిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం అరికట్టక పోవడం సిగ్గుచేటని అన్నారు. ముడుమల సంఘ టన జరిగి వారం రోజులు గడుస్తున్న పూజారి చక్ర పాణి అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం పోలీసులు, పాలకులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, సమాజానికి మీరు ఏమి సందేశం ఇవ్వాలని అనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై నానాటికి రాష్ట్రంలో పెరుగుతున్న అఘాయిత్యాలు దృష్టిలో పెట్టుకునే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు కఠినమైన చట్టాలను తీసుకొచ్చిన దళితులపై ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాల్సిన ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సడలింపుల వల్ల నేటికీ దాడులు కులవివక్ష పెరిగిపోతుందని అన్నారు. దళితుల మీదనే దాడులు ఎందుకు జరుగుతు న్నా యని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇప్పటివరకు కూడ ఒకే సారి ఒకే కులానికి చెందిన 45 మంది ఏ కులం వారు కూడా చనిపోలేదని , ఒక్క మాల మాదిగలు మాత్రమే ఈ దేశంలో అగ్రవర్ణ వర్గాల దాడులో ఊచకోతకు గురై చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో దళితులపైనే దాడులు జరుగు తున్నాయని ప్రశ్నించారు, ముడుమల సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న నేటికీ నిందితుని చక్రపాణిని ఎందుకు అరెస్టు చేయలేదని అరెస్టు చేసే వరకు దళిత ప్రజాసంఘాల పోరాటం కొనసా గుతూనే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అంబే ద్కర్ సంఘం, పీడీఎస్‌యూ , సీపీఐ, కుల వివక్ష పో రాట సమితి,కే ఎన్ పీ ఎస్, ఎమ్మార్పీఎస్, డీబీఎఫ్ , బీఎస్పీ, డీ.ఎస్.పీ, అంబేద్కర్ యువజన సంఘం, గౌడ్ సంఘం, జోగిని వ్యతిరేక పోరాట సమితి, డీటీఎఫ్, కేవీపీఎస్, యూటీఎఫ్, ఐ ఎఫ్‌టీయూ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఏఐసీసీ అబ్జర్వర్ రోహిత్ చౌదరిని కలిసిన నాయకులు

**ధరూర్ :** హైదరాబాదులోని సచివాలయంలో ఏఐసిసి అబ్జర్వర్ రోహిత్ చౌదరి ని కలిసిన గద్వాల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, డిఆర్ శ్రీధర్, అమరవాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకటరామిరెడ్డి, మోహన్ రావు, అచ్చన్నగౌడు మర్యాదపూర్వకంగా కలిశారు. గద్వాల రాజకీయ పరిస్థితుల గురించి, గద్వాల నియోజకవర్గం అభివృద్ధి గురించి మాట్లాడారు.



## నేటి ధర్నాను విజయవంతం చేయండి

- భవన నిర్మాణ కార్మికులు

**నవతెలంగాణ - నారాయణపేట**

తెలంగాణ భవన నిర్మాణ , ఇతర నిర్మాణ సంక్షేమ మండలి ద్వార అందే సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ల ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ లకు అప్పజెప్పడం కారణంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల ఫలాలు అందడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని, ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంక్షేమ పథకాలను తెలంగాణ భవనం నిర్మాణ , సంక్షేమ బోర్డు ద్వారానే అమలు చేయాలని కోరుతూ నేడు జరిగే ఈ ధర్నాకు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రయాణికులకు బస్సుల సంఖ్యలు పెంచాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్



**నవతెలంగాణ - బల్మూరు**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరమే ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రోజువారిగా బస్సుల రద్దీ పెరిగి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికులకు అసౌకర్యాన్ని సౌకర్యంగా మార్చాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బల్మూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్సుల సంఖ్య పెంచాలని మారుమూల చెంచుగూడాలకు తండాలకు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని నిరసన చేశారు. బల్మూరు నుండి లింగాల ప్రాంతానికి రాత్రి 9 గంటల వరకు బస్సు సౌకర్యం ఉండే విధంగా అచ్చంపేట డిఎం చర్యలు చేపట్టాలని వారు కోరారు. లేనిచో ప్రజల సమస్యల దృష్ట్యా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాట కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి లాల్ మహమ్మద్, గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు మాసయ్య, రాజు, భాస్కర్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబిత సవరణ చేయాలని వినతి..

**నవతెలంగాణ వెల్దండ**

స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఓటరు జాబిత సవరణ చేయాలని రాచూరు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పద్మకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గతంలో 2019లో తయారుచేసిన ఓటర్ జాబితా వార్డుల విభజనలో అశాస్త్రీయంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఓటర్ జాబితా తయారీలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఓటరు జాబితా సవరణలు క్రమ పద్ధతిలో వచ్చేవిధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్ రెడ్డి ,ప్రేమ్‌కుమార్,శివశంకర్, వెంకటయ్య జంగయ్య మహేష్ ,అనిల్ , జంగయ్య, పాపయ్య తదితరులు ఉన్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

- తెలంగాణ రైతాంగ సమితి నాయకులు




**నవ తెలంగాణ వనపర్తి రూరల్**

వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సమితి ఆధ్వర్యంలో పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని రైతంగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతాంగ సమితి నాయకులు కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి అనంతరం జాయింట్ కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పోడు భూములు 5వేల ఎకరాలు ఉన్నాయని, వాటిని రైతాంగం సాగు చేసుకుంటూ ఉన్నారని తెలిపారు. వారికి వెంటనే హక్కు పత్రాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2022 అటవీ సంరక్షణ నియమాలను రద్దుచేసి, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, జిల్లా నాయకులు చింతకుంట బాలయ్య, చెవ్వ బాలయ్య ,రాములు, కురుమన్న, నాగన్న ,భరత్, మురళి రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
5
బుధవారం | ఆగస్టు 28, 2024 | www.navatelangana.com

## పోరాటాలతోనే మహిళా హక్కుల రక్షణ

- ఐద్వా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రత్నమ్మ , ఏ. నర్మద



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పోరాటాలతోనే మహిళా హక్కుల రక్షణ అని, ఐద్వా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రత్నమ్మ ,ఏ. నర్మద అన్నారు. మంగళవారం వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం వారి హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మహిళా సంఘంగా ముందుకు సాగుతు మహిళ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా రెండవ మహాసభలు గద్వాల పట్టణంలో సెప్టెంబర్ 29,30 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలు జయప్రదం కోసం మేధావులు, అభ్యుదయవాదులు, మహిళా సంఘం నాయకురాలు, శ్రామి కులు కర్షకులు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమాజంలో బయటకు చెప్పుకోలేని అనేక విషయాలు మరుగున పడిపోతున్న తీరు పై ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు, ఆందోళనలు నిర్వహించి రక్ష ణగా నిలిచిన చరిత్ర ఐద్వాకు దక్కిందన్నారు. మహిళ హక్కుల కోసం పోరా టలు చేస్తున్న ఐద్వా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకోసం ఐద్వా రెండవ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జిల్లా మహా సభలో రాష్ట్ర నాయకత్వం, జిల్లానాయకులు, మండల, గ్రామ ప్రతినిధులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు రత్నమ్మ, పద్మ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప వైద్య సిబ్బందికి సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా జిల్లావైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప ఆధ్వర్యంలో మంగళవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు పనిచేసే ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బంది అందరికీ డిస్టిక్ లెవెల్ ఓరియంటేషన్, కాంప్రహెన్సీవ్ ప్రైమరీ హెల్త్ కేర్, హెచ్ఐవీ ఎయిడ్స్, దిశా ప్రోగ్రాంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీఎంహెచ్ఓ మాట్లాడారు.ప్రతి ఒక్కరికీ ఇట్టి ప్రోగ్రామ్లపై అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవీ ఎయిడ్స్, అన్ని విషయాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సంధ్యా కిరణమైయి, డీపీఎం మాధవి, డీడీఎం రామాంజనేయులు, కళ్యాణి, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, బీఎఎంఎస్ డాక్టర్లు, ఎయిడ్స్ దిశా ప్రోగ్రాం నకు సంబంధించిన సిబ్బంది రాఘవేంద్ర రెడ్డి , సీ ఎస్ ఓ, రమేష్ , సాయికుమార్ పాల్గొన్నారు .

# కార్మిక వర్గ ఉద్యమాల వారధి.. సీఐటీయూ

- సీఐటీయూ రాష్ట్రనాయకులు కిల్లె గోపాల్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక వర్గ పోరాటాల వారధిగా సీఐటీయూ గత ఐదు దశాబ్దాలుగా నిరంతరం కార్మిక వర్గ పక్షాన పోరాడిందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు . మంగ ళవారం స్థానిక వాల్మీకి కమిటీ హాల్లో సీఐటీయూ విశిష్టత అనే క్లాసును కార్మికులకు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ 1970 లో ఆవిర్భవించిందని అన్నారు. ఐక్యత పోరాటం అనే నినాదాలతో దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని ఐక్యతపరిచి వారి హక్కుల కోసం సంఘాలు పెట్టిన ఘన చరిత్ర సీఐటీయూకు ఉందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా కార్మిక వర్గాన్ని చైతన్య వంతం చేస్తూ వారిని సంఘటిత పరుస్తూ సామాజిక ఆర్థిక మార్పులకు కృషి చేసిందన్నారు. పని ప్రదేశాలలో దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా కార్మిక వర్గానికి అండగా నిలిచి పోరాటాలు చేసిందని అన్నారు. దేశ చరిత్రలోనే చిరస్థాయిలో నిలిచిన రైల్వే సమ్మెను నిర్వహించి కార్మికుల సమస్యల పరిష్కరించినట్లు పేర్కొన్నారు. కార్మిక వర్గ సమస్యలపై రాజీలేని సమరశీల పోరాటాలను నడుపుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక విధానాలకు కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేసిందన్నారు. నయా ఉదారాబాద్ ఆ విధా నాలు వేగవంతమైన తర్వాత కార్మికులపై శ్రమ దోపిడీ పెరిగిందని, అనికి తగ్గ వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరే విధా నాన్ని పెంచుతున్నారని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉండి తమహక్కులను సాధించు కోవా ల న్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నర సింహ , ఆశా వర్కర్ల సంఘం అధ్యక్ష , కార్యదర్శులు పద్మమ్మ సునీ తమ్మ ,నాయకులు కాంతమ్మ , లక్ష్మీ , మాధవి , అన సూయ, సు జాత , రాజేశ్వరి , నాగబాల , చెన్నమ్మ , మమత , నాగ ప్ర మీల, పాగుంట ఆబీద,శివ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.







### నిందితులను తక్షణమే శిక్షించాలి..

కలకత్తాలోని ఆర్జీకార్ కళాశాలలో చదువుతున్న జూనియర్ వైద్య విద్యార్థినినీ అత్యాచారం, హత్య చేసిన నిందితులను తక్షణమే శిక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు..మంగళవారం స్థానిక పాత బస్టాండ్ లోని హమాలీ అడ్డా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న మహిళా సాధికరత కేవలం మాటలలోనే ఉందని, దేశవ్యాప్తంగా విద్యార్థినీలు మహిళలపై జరుగుతున్న దాడులను అరిక ట్టడంలో దారుణంగా విపలమైయ్యాయని విమర్శించారు .మహిళలపై దా రుణాలు జరిగిన ప్పుడు స్పందించడం కాదని, శాశ్వత పరిష్కారం దిశగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణలను రూపొందిం చాలని డిమాండ్ చేశారు. అంతరిక్షంలో అద్భుత విజయా లను సాధిస్తున్నమని గొప్పలు చెప్పే నాయకులు అత్యాచార నిందితులను పట్టుకుని శిక్షించడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నరో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత ,ఆర్థిక , రాజకీయ , సామాజిక , సమానత్వంపై గొప్పలు చెప్పే నాయకులు వరుసగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి ఇన్ని రోజు లైనా ఇప్పటికీ బాధిత కుటుంబానికి న్యాయం జరగక పోగా.. జరుగుతున్న పోరాటాన్ని అణచి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రక్షణకు చట్టాలు చేయడం కాదని వాటిని సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చే శారు. దేశవ్యాప్తంగా ఆసుపత్రులలో మౌలిక సదుపా యాలు కల్పించి వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాలకృష్ణ, రంగన్న , నాయకులు విష్ణు, నరేష్ , రామాంజనేయులు , వెంకటేష్ , వీరేశ్, నరసింహ, భాష తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికుడి కుటుంబానికి ..
## రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హాలీంపాషా



నవతెలంగాణ -జోగులాంబ గద్వాల / గట్టు

వలస కార్మికుడి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హాలీంపాషా, టీ ఎన్ ఎస్ ఎఫ్ సుభాన్ డిమాండ్ చేశారు. మంగళవారం సల్కాపురం మైనింగ్ దగ్గర వర్కర్లతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సల్కాపురం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమ మైనింగ్ చేయడంతో కార్మికుడు విజయ్ కుమార్ సింగ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయ్ కుమార్ సింగ్‌కు ముగ్గురు పిల్లలు.. అమ్మాయితో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. నాకుని గ్రామం బన్నీ పోస్ట్ బే హెలి మండలం సాహెూడోల్ జిల్లాకు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి కార్మికుడిగా చెం దిన విజయ్ కుమార్ సింగ్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తాము నిధులు నిర్వహించమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్ అక్రమాలు జరుగుతున్న ఇక్కడున్న ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లేకుండా ఉండడం వల్లనే సంఘటనలు జరుగుతున్నాయని, బ్లాస్టింగ్ జరుగుతున్న సమయంలో ఎలాంటి సైరన్ గాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా బ్లాస్టింగ్ చేయడంవల్లనే ఒక కార్మికుడు మృతికి కారణమైన ఏ వీ పీ కాంట్రాక్టర్ పూర్ణచంద్రరావు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై కూడా కేసు నమోదు చేసి చట్ట పర మైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాంట్రాక్టర్ రెండు నెలల నుంచి జీ తాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని కార్మికులు వాపో యారు. ఉదయం 8 గంటలకు నుంచి సాయంత్రం 7 గంటల వరకు పనిచేస్తున్నట్లు కార్మికులు పేర్కొంటున్నట్లు వాపోయారు. కార్మికులతో వెట్టి చాకిరీ చేయి స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల అధ్యక్షులు రామిరెడ్డి, రాకేష్, ఆంజనేయులు, కార్మికులు రాజేందర్ సింగ్, రాజేందర్ సింగ్ గౌడ్, సత్యదేవ్ సింగ్ , విజయ్ దేవ్ సింగ్, ముజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు నిర్వహించనున్న..
## క్రీడలను విజయవంతం చేయాలి : ఎంఈఓ

నవతెలంగాణ - అలంపూర్

ఈ నెల 29న అలంపూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించనున్న 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను విజయవంతం చేయాలని ఎంఈఓ అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ క్రీడలను అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో నిర్వహిస్తున్నామని, కోకో, వాలీబాల్, కబడ్డీ క్రీడలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఈ క్రీడల్లో 14 సంవత్సరాల లోపు వయసుగల విద్యార్థులు, 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీడీ, పీఈటీలు ప్రతి పాఠశాల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనే విధంగా కృషి చేయాలని సూచించారు.

## సమస్యలను పరిష్కరించని..
## అసమర్ధ ప్రభుత్వం

- తెలంగాణా రాష్ట్ర పెన్షనర్ల సంఘం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించని అసమర్ధ ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ పాషా, గద్వాలా జిల్లా అధ్యక్షులు అబ్దుల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటన డిమాండ్ చేశారు. అధికా రంలోకి వచ్చిన వెంటనే పరిష్కారంచేస్తానని హామీ ఇచ్చి తొమ్మిది నెలలు దాటు తున్నా మూడేళ్లుగా రావాల్సిన అయిదు డీఏ లు పెండింగ్లో పెట్టి ఉద్యోగుల, పెన్షనర్ల ఉసురు పోసుకుంటున్నదనీ దుయ్య బట్టారు. క్యాష్ లెస్ హెల్త్ ట్రీం ట్మెంట్, ఈ హెచ్ ఎస్ అమలూ, ఐ ఆర్ పెంపు చేయడమూ, నూతన పీ ఆర్ సీ మంజూరూ, స్పెషల్ టీచర్ సర్వీస్ పెన్షన్ కు అనుమతించడమూ, పొరుగునున్న ఏ పీ రాష్ట్ర కర్నూల్ టౌన్లో ని వైద్య శాలల్లో చికిత్స పొందే అవకాశమూ, ప్రతి జిల్లాకు రెండు వెల్నెస్ సెంటర్లు మంజూరు చేయడం తదితర డిమాండ్లను సత్వరం పరిష్కరిస్తూ 5 పెండింగ్ డీ ఏ లను వెంటనే మంజూరు చేయాలని, తెలంగాణా రాష్ట్రప్రభుత్వం ప్రదర్శి స్తున్న నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. కుబేరు కబంద హస్తాల నుంచి ట్రెజరీ బిల్లు లకు విముక్తి కల్పించాలని, న్యాయబద్ధంగా రావాల్సిన నగదు బకాయి లన్నింటినీ వాయిదాలు లేకుండా ఏక మొత్తంలో ఓకేసారి చెల్లించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.

## అనధికారికంగా వసతి గృహాలు నిర్వహిస్తున్న..
# ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా వసతి గృహాలు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ విజయ లక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ శివకుమార్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాలజిల్లాలో అలంపూర్ లో మాంటిశ్వరి ఎర్రవల్లి లోని ఏకశిలా ఇంటర్నేషనల్ ఐజలోని బ్రైట్ స్టార్ జిల్లా కేంద్రంలోని నోబెల్ ఇండో ఇంగ్లీష్ అబ్రహం తదితర విద్యాసంస్థలు అనధికారికంగా ప్రైవేటుగా వసతి గృహాలను నిర్వహిస్తున్నాయని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు తాము ఎవరికీ వసతి గృహాలకు అనుమతులు ఇవ్వలేదని అంటున్నారని.. అటువంటప్పుడు పాఠశాల ప్రాంగణాలలోనే వసతి గృహాలను నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రైవేటు వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, భోజన వసతి, వైద్యంపై పర్యవేక్షణ అర్థం కాని పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రైవేటు వసతి గృహాలలో చదివే విద్యార్థులు ఎక్కువగా 14 సంవత్సరాల వయస్సు లోపు విద్యార్థులు ఉంటున్నారని. వీరికి పోష కాలతో కూడిన ఆహారం అందించకపోతే అది విద్యా ర్థులపై దీర్ఘకాలిక ప్రభావం చూపు తుందన్నారు. విద్యార్థి సంఘాలను వసతి గృహా లలోకి అనుమతించనప్పుడు విద్యాశాఖ అధికారులు అక్కడ తనిఖీలు చేయనప్పుడు విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఏ విధంగా తెలుస్తుందని ప్రశ్నించారు. వసతి గృహాల నిర్వహణ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలు వసూలు చేయడమే కాక విద్యార్థుల నుంచి ఆదనంగా వసూలు చేస్తున్న ఫీజులకు లెక్కే లేకుండా పోయిం దన్నారు. విద్యార్థులకు విరామం విశ్రాంతి లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండవ శని వారం, ఆదివారం ప్రభుత్వ సెలవు దినాలలో కూడా వసతి గృహాలలో ఉన్న విద్యార్థులకు తరగతులు పరీక్షలను నిర్వహిస్తూ వారి శారీరక, మానసిక ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తున్నారని విమ ర్శించారు. ప్రభుత్వంతో విద్యాశాఖ వారి అనుమతితో ప్రైవేటు విద్యాసంస్థలు వసతి గృహాలను నిర్వహిస్తే అభ్యంతరం లేదని, కానీ ఎవరి అనుమతి లేకుండానే వసతి గృహాలను నిర్వహిస్తూ లక్షలాది రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల ఎంఈవోలు స్థానికంగా వారి వారి మండలల పరిధిలో స్థానికంగా విద్యా సంస్థలు నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలపై తనిఖీ చేయాలని, వసతి గృహాల నిర్వహణకు సంబంధించి అనుమతి పత్రాలను పరిశీలించాలని, ప్రభుత్వం విద్యాశాఖ అనుమతి లేని వసతి గృహాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్ కుమార్ ,మహేష్,వసంత్,రాజేష్, రాము ,శివ పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ..
## తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - ధరూర్

ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ టీపీఈటీఎఫ్ రాష్ట్ర కమిటీ , జోగులాంబ గద్వాల జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆదేశాల మేరకు.. ధరూర్ మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అధ్యక్షులు అయూబ్ , ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు ఆధ్వ ర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిషన్ లేబర్ కార్డు తీసు కొని ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు ఎలక్ట్రికల్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పరిష్కరించాలని కోరారు. సమస్యలను తహసీల్దారు సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ రాఘవేంద్ర, జయన్న, వహీద్, మురళి, నరసింహులు, ప్రసాద్, మాలిను, సంపత్ , రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3న ..
## వీరతెలంగాణ నాటిక ప్రదర్శన



నవ తెలంగాణ - అలంపూర్

వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 3వ తేదీన అలంపూర్ పట్టణంలో వీర తెలంగాణ నాటిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్, కార్యదర్శి ఆశన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాట శక్తివంతమైనదని, ప్రజలను ఆలోచింపజేస్తూ చైతన్య పరుస్తుందని, కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసం, కళ ప్రగతి కోసం అనే నినాదంతో 80 ఏళ్లుగా ప్రజానాట్య మండలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి పాటై ఆటై ప్రజానాట్యమండలి ముందుకు సాగుతోందని, నడిగడ్డ ప్రాంతంలో మొదటిసారి వీర తెలంగాణ నాటిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆనాటి నైజాం నవాబు కాలంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలు ఏ రకంగా కొనసాగాయి, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులేమిటి, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజలు పోరాడిన విధానాన్ని కళాకారులు ఆటపాటలతో అలంపూర్ లో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఆనాటి పోరాటంతో

మట్టి మనుషుల శౌర్యం, సమరయోధుల త్యాగం ప్రపంచ పటంలోనే తెలంగాణ నేలను వీర తెలంగాణ గా సుస్థిరం చేశాయని, భారతదేశమంతటా సాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమ ప్రేరణతో మొదలైన తెలంగాణ పోరాటం దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ కొమురం భీం, షేక్ బందగి వంటి వీరులు తిరుగుబాటును ప్రారంభించారని గుర్తు చేశారు. తెలంగాణ పోరాటంలో యాదగిరి రాసిన బండెనక బండి గట్టి 16 బండ్లు కట్టి ఏ బండిలో వస్తవు కొడుకో నైజాము సర్కరోడా అనే పాట నేపధ్యం 3వ తేదీ అలంపూర్ పట్టణంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కళాకారుల బృందం ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆనాటి పోరాట పరిస్థితులు ప్రజలకు వివరించాలనే ఉద్దేశంతో 30 మంది కళాకారులతో సౌర్య యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తిక్




నవతెలంగాణ - గట్టు

తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యూ (అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తిక్ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యూ (అనుబంధం ) ఆధ్వర్యంలో కేటీదొడ్డి మండల ఎంపీడీవో కృష్ణ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచా యతీలలో పని చేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్‌ను కేటా యించాలని, గ్రాంట్ నుంచి వేతనాలు ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు నెలల తరబడి పెం డింగ్ లో ఉన్న జీతాలు రాకుంటే ఏం తిని బతకాలి? ఏలా పని చేయాలని, జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధుల నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయా లని, 2 నెలా నుంచి 8 నెలలా వరకు పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ వర్కర్స్ వేతనాలను వెంటనే చెలించాలని , గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లీ ప్రేమ చూపుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని, లేనిచో రానున్న వర్షం కాలం సీజన్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టిపర్పస్ విధానాని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీయూ జిల్లా నాయకులు ఎం నర్సింలు , వర్కర్స్ నరసప్ప , నరసింహులు ,తిరుమల , ఐలన్న , నల్ల సామి, భీమేష్ , జయన్న , లక్ష్మి , నరసమ్మ , కురువ పెద్ద వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరుపై హర్షం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ గట్టు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో గత ఐదు నెలల తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడం పట్ల బసు హనుమంతు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కవితకు బెయిల్ మంజూరుతో గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌక్, గట్టు మండల కేంద్రంలో బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో బాణసంచ కాల్చి, స్వీట్లను తినిపించుకొని, సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితకి సుప్రీంకోర్టులో బేయిల్ మంజూరు కావడం చాలా సంతోషకరమన్నారు. కవితకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని హృదయపూర్వక స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయ కుట్రతోనే ఎమ్మెల్సీ కవితని అరెస్టు చేసిన, కోర్టులో ధర్మమే గెలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల బండ శేఖర్ నాయుడు, మోనేష్, తిమ్మప్ప గౌడ్, తిరుమలేష్, ఎల్కూర్ మునప్ప, ఆబ్బు,బీచుపల్లి, భాస్కర్, శివ, ఆన్సర్, మహబూబ్, సూరి, నరసింహులు, కామేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

